e
ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 23-01-2026 సంపుటి : 1 సంచిక :215 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ఏపీలో మార్చి నుంచి మరో...
# కొత్త కార్యక్రమం..!!

- ఏపీ ప్రభుత్వం మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది
- రాష్ట్రవ్యాప్తంగా అమలుకు రెడీ.. ప్రభుత్వం ముందుగానే అప్డేట్ ఇచ్చేసింది
- సీఎం ఆదేశాలతో మరో కొత్త కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందడుగు
- ఉగాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా మొక్కులు నాటే కార్యక్రమానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఇతర ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ

మార్చి నుంచి ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. ఉగాది నుంచి పలు కొత్త కార్యక్రమాలను ప్రారంభించేందుకు కూటమి సర్కార్ రెడీ అవుతోంది. అందులో భాగంగా మరో కొత్త కార్యక్రమం ప్రారంభంపై కీలక ప్రకటన చేశారు.

ఏపీ ప్రభుత్వం మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఉగాదిని పురస్కరించుని మార్చి నుంచి కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఇందుకు ఇప్పటినుంచే సిద్ధమవుతోంది. ఈ మేరకు సీఎం చంద్ర బాబు ఆదేశాలతో మరో కొత్త కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందడుగు వేశారు. ఉగాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా మొక్కులు భారీగా నాటే కార్యక్రమానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సచివాలయంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో పవన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గ్రీన్ కవర్ ప్రాజెక్ట్ కార్యక్రమంపై సుదీర్ఘంగా చర్చించారు. మార్చి నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్నీ శాఖలు సిద్ధం చేయాలన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రహదారుల వెంట, ఇతర ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు.

## దావోస్.. హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు...
# నిర్వహించాలి..!!

- దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు
- ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలి
- సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు
- మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డితో బ్లైజ్ కో ఫౌండర్ సీఈవో దినకర్ మునగాల భేటీ
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి




దావోస్: వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డితో బ్లైజ్ కో ఫౌండర్ సీఈవో దినకర్ మునగాల భేటీ అయ్యారు. హైదరాబాద్ బ్లైజ్ ఆర్ అండ్ డీ సెంటర్ విస్తరణకు తెలంగాణ ప్రభుత్వంతో ఆయన ఎంవోయూ కుదుర్చుకున్నారు.

## ఏపీ రాజధానిగా అమరావతికి
# చట్టబద్ధత..!!
### ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు

- పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది
- 2024 జూన్ 2తో గడువు ముగియడంతో ఏపీకి రాజధానిని తప్పక ప్రకటించాలి
- తమ రాజధానిగా అమరావతిని ప్రకటించాలని ఏపీ ప్రభుత్వం కేంద్రానికి నివేదిక
- 2024 జూన్ 2 నుంచే వర్తింపజేయాలని రాష్ట్రం విజ్ఞప్తి చేసింది
- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికను పరిశీలించిన కేంద్ర హెూంశాఖ..
- నోడల్ ఏజెన్సీగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటించేందుకు చర్యలు

2లో

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు రంగం సిద్ధమవుతోంది. మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. మొదట క్యాబినెట్‌లో ఆమోదం తెలిపి.. అనంతరం పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్న విషయం తెలిసిందే. 2024 జూన్ 2తో గడువు ముగియడంతో ఏపీకి రాజధానిని తప్పక ప్రకటించాల్సిన పరిస్థితి నెలకొంది. తమ రాజధానిగా అమరావతిని ప్రకటించాలని ఏపీ ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపించింది. రాజధాని ఎంపిక



ప్రక్రియ, అమరావతి ప్రాంతంలో చేపట్టిన రాజధాని నిర్మాణ కార్యక్రమాలు, ఇతర చర్యలపై కేంద్రానికి నోట్ ఇచ్చింది. దీంతో ఏ తేదీ నుంచి అమరావతిని


## ప్రపంచ ఆర్థిక సదస్సు..
### సీఎం రేవంత్‌తో కలిసి...
# పాల్గొన్న చిరంజీవి

- చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న సీఎం..
- సదస్సుకు రావాలని ఆహ్వానం..దీంతో హాజరైన చిరంజీవి
- అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది...
- తమ కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా వీక్షించా..ఎంతో ఆస్వాదించా..: సీఎం రేవంత్

హైదరాబాద్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ప్రముఖ నటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న సీఎం.. సదస్సుకు రావాలని



ఆహ్వానించారు. దీంతో ఆయన హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంటను చిరంజీవి వీక్షించారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది. అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ తమ కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా వీక్షించానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సీఎం అభినందనలు తెలిపారు. చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహార యాత్ర నిమిత్తం స్విట్జర్లాండ్ వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో సీఎం రేవంత్‌రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు.



## ఏపీ మద్యం కేసు..
### ముగ్గురు నిందితులకు సుప్రీంలో
# ఎదురుదెబ్బ..!!

- ట్రయల్‌కోర్టుకు వెళ్లాలని సీజేఐ ధర్మాసం సూచిస్తూ 4 వారాల గడువు ఇచ్చింది
- డిఫాల్ట్ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా మార్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది
- నిబంధనలు అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది

ఢిల్లీ: ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. దీని కోసం ట్రయల్‌కోర్టుకు వెళ్లాలని సీజేఐ ధర్మాసం సూచిస్తూ 4 వారాల గడువు ఇచ్చింది. నిందితులు ముగ్గురూ ఇప్పటికే డిఫాల్ట్ బెయిల్‌పై ఉన్నట్లు ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో డిఫాల్ట్ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా మార్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. నిబంధనలు అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది.

## సైబర్ సెక్యూరిటీ నగరంగా అమరావతిని తీర్చిదిద్దడంలో...
# సహకరించండి
### దావోస్‌లో ఇజ్రాయెల్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ

- విశాఖ- చెన్నై కారిడార్‌లో యూఏవీ డ్రోన్ల తయారీ, తీరప్రాంత గస్తీ..
- వ్యవసాయ రంగంలో వినియోగానికి డ్రోన్ల తయారీ,
- వ్యర్థ జలాల రీసైక్లింగ్ సాంకేతికతపై సహకారాన్ని కోరిన సీఎం
- ఏపీ-స్విట్జర్లాండ్‌ల మధ్య వివిధ రంగాల్లో వాణిజ్య సంబంధాలు..
- ప్రముఖ కంపెనీల సీఈఓలతో ముఖాముఖి భేటీ కానున్నారు

సైబర్ సెక్యూరిటీ నగరంగా రాజధాని అమరావతిని తీర్చిదిద్దేందుకు సాంకేతిక సహకారం అందించాలని ఇజ్రాయెల్ ప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా దావోస్‌లో ఉన్న సీఎం.. ఇజ్రాయెల్ వాణిజ్య, పరిశ్రమల మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ పిషర్‌తో సమావేశమయ్యారు. విశాఖ-చెన్నై కారిడార్‌లో యూఏవీ డ్రోన్ల తయారీ, తీరప్రాంత గస్తీ, వ్యవసాయ రంగంలో వినియోగానికి డ్రోన్ల తయారీ, వ్యర్థ జలాల రీసైక్లింగ్ సాంకేతికతపై సహకారాన్ని సీఎం చంద్రబాబు కోరారు.



అమరావతి: సైబర్ సెక్యూరిటీ నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు సాంకేతిక సహకారం అందించాలని ఇజ్రాయెల్ దేశ ప్రతినిధి బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఆ దేశ వాణిజ్య, పరిశ్రమల మంత్రి నిర్ బరక్కత్, ట్రేడ్ కమిషనర్ గోయ్ ఫిషర్, స్విట్జర్లాండ్‌లో ఇజ్రాయెల్ ట్రేడ్ మిషన్ ప్రతినిధి షిర్‌స్లట్కీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో డ్రోన్ తయారీ, తీర ప్రాంత గస్తీ,



వ్యవసాయ రంగంలో వినియోగించే డ్రోన్ల తయారీ సాంకేతికత అందించే విషయమై వారితో చర్చించారు. డీశాలినేషన్, పారిశ్రామిక అవసరాల కోసం వ్యర్థ జలాల రీసైక్లింగ్ సాంకేతికతపై సహకారం అందించాలని కోరారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌తో పాటు సెమీకండక్టర్ల తయారీ, జపాన్, కొరియా పారిశ్రామిక క్లస్టర్ల మాదిరిగా ఇజ్రాయెల్ కూడా ఒక పారిశ్రామిక క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని సీఎం ప్రతిపాదించారు.

**స్విస్ ప్రతినిధి బృందంతో చంద్రబాబు భేటీ...** ఏపీ-స్విట్జర్లాండ్‌ల మధ్య వివిధ రంగాల్లో వాణిజ్య సంబంధాలు.. ఏపీలో స్విస్ కంపెనీల కార్యకలాపాలు.. విస్తరణ అంశాలపై సీఎం చంద్రబాబు ఆ దేశ ప్రతినిధి బృందంతో దావోస్‌లో చర్చించారు. ఆ దేశ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి హెలెనే బడ్లిగర్ అర్టీడా, ఆర్థిక వ్యవహా రాల ప్రతినిధి అంబాసిడర్ ఆండ్రియా రౌబర్, స్విస్ పార్లమెంటు సభ్యుడు నిక్ గుగ్గర్, సీకో సలహాదారు మార్టీనా బైటెన్హాదర్‌లతో సీఎం భేటీ అయ్యారు.

**మూడోరోజూ దావోస్‌లో సీఎం బిజీ...** దావోస్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు మూడో రోజూ (బుధవారం) కీలక సమావేశా ల్లో పాల్గొననున్నారు. ప్రముఖ కంపెనీల సీఈఓలతో ముఖాముఖి భేటీ కానున్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం కాంగ్రెస్‌లో పారిశ్రామిక పురోగతిపై నిర్వహించే సెషన్‌లో పాల్గొంటారు. హురైసిస్ ఛైర్మన్ ఫ్రాంక్ రిచర్‌తో

..2వ పేజీలో

# ఏపీలో మార్చి నుంచి మరో కొత్త కార్యక్రమం..!!

(మొదటిపేజి తరువాయి)

**బడ్జెట్‌లో కేటాయింపులు...** ఇక రైతుల భూమల్లో పండ్ల రకాలను నాటాలని, ఇందుకోసం రానున్న బడ్జెట్?లో నిధులు కేటాయిస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇందుకోసం సీఎం చంద్రబాబుతో తాను చర్చిస్తానన్నారు. అన్ని శాఖల అధికారులు గ్రీన్ కవర్ ప్రాజెక్టుపై పక్కా ప్లాన్?తో ముందుకు రావాలని, ఫిబ్రవరి 5వ తేదీన మరోసారి సమావేశం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపుపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని, అందులో భాగంగా ఈ కొత్త కార్యక్రమాన్ని మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా పచ్చదనం ఉండేలా చేయాలని, స్వదేశీ మొక్కలు నాటడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. తీరప్రాంతాల్లో పెనుగాలులను తట్టుకునేందుకు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యాన్ని తగ్గించేందుకు మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం పచ్చదనం ఉందని, 2030 నాటికి 37 శాతా




నికి చేరుకోవాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.

**2047 నాటికి సగ భాగం పచ్చదనం...** 2047 నాటికి రాష్ట్రంలోని సగ భాగం పచ్చదనంతో నిండిపోవాలని, ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. ఇందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉంటుందన్నారు. ఇందులో ఉద్యానశాఖ 12 శాతం మొక్కలు నాటే లక్ష్యం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 40 శాతం తీర ప్రాంతం అటవీశాఖ పరిధిలో ఉందని, మిగతా భూభాగంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు పవన్ తెలిపారు. నేషనల్ హైవేస్? వెంట మొక్కలు ఉన్నట్లే.. రాష్ట్రంలోని ప్రతీ రహదారి వెంట మొక్కలు ఉండేలా చేస్తామన్నారు. తీర ప్రాంతాల్లో ఉప్పు నీటిని తట్టుకునేలా మొక్కలు నాటుతామన్నారు. అన్ని శాఖలు ఇందులో భాగస్వామ్యం కావాలని సూచించారు. 2030 నాటికి 9 లక్షల హెక్టార్లలో మొక్కలు నాటేలా లక్ష్యం పెట్టుకున్నట్లు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## సైబర్ సెక్యూరిటీ నగరంగా అమరావతిని తీర్చిదిద్దడంలో సహకరించండి

**(మొదటిపేజి తరువాయి)** సమావేశం కానున్నారు. తమారా హాస్పిటాలిటీ సంస్థ ఫౌండర్ సృష్టి శిబులాల్, ఆ సంస్థ సీఓఓ ఖుష్బూ అవస్థి, కాలిబో ఏఐ అకాడమీ సీఈవో రాజ్ వట్టికుట్టి ముఖ్య మంత్రితో సమావేశమై చర్చిస్తారు. ఏపీ సీఎన్ఎఫ్ నిర్వహించే హీలింగ్ ప్లానెట్ త్రూ రీజనరేటివ్ ఫుడ్ సిస్టమ్స్ పేరిట జరిగే చర్చలో పాల్గొంటారు. ట్రిలియన్ డాలర్ పివోట్ రీరైటింగ్ మార్కెట్ సిగ్నల్స్ ఫర్ నేచర్ పాజిటివ్ గ్రోత్ అనే అంశంపై చర్చలో పాల్గొంటారు. బ్లూమ్‌బర్గ్ సంస్థ నిర్వహించనున్న ట్రిలియన్స్ ఆఫ్ డాలర్స్ ఏఐ మూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ సెషన్‌లో ముఖ్యవక్తగా ప్రసంగించనున్నారు. ఏపీ లాంజ్‌లో నిర్వహించే బిల్డింగ్ ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమంలో కేంద్రమంత్రులతో కలిసి పాల్గొంటారు. వాతావరణ మార్పులపై ఫైనాన్సింగ్ రీజనరేషన్ మొబిలైజింగ్ కేపిటల్ పేరిట నిర్వహించే కార్యక్రమానికీ సీఎం హాజరవుతారు.

## ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత..!!

**(మొదటిపేజి తరువాయి)** రాజధానిగా ప్రకటించాలో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర హోంశాఖ సూచించింది. 2024 జూన్ 2 నుంచే వర్తింపజేయాలని రాష్ట్రం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికను పరిశీలించిన కేంద్ర హోంశాఖ.. నోడల్ ఏజెన్సీగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటించేందుకు చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖల నుంచి అభిప్రాయాలను కోరింది. ఇప్పటికే పలు శాఖలు తమ అభిప్రాయాలు చెప్పగా.. పట్టణాభివృద్ధి, న్యాయ, వ్యవసాయశాఖల అభిప్రాయాలు త్వరగా పంపాలని సూచించింది. మంత్రిత్వ శాఖలతోపాటు నీతి ఆయోగ్ అభిప్రాయాన్ని కూడా తీసుకోనుంది. ఈ ప్రక్రియను పూర్తి చేసి పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు కేంద్ర హోంశాఖ నోట్ తయారు చేయడంలో నిమగ్నమైనట్లు సమాచారం.

### చట్టసభలకు రాని సభ్యులకు 'నోవర్క్-నోపే'
## అమలు చేయాలి

:స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**అమరావతి:** శాసనసభకు ఒక్క రోజు కూడా హాజరు కాకుండా కొందరు ఎమ్మెల్యేలు జీతభత్యాలు తీసుకుంటున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ఇలాంటి అనైతిక



ప్రవర్తనను ఎలా సమర్థించ గలుగుతామని ప్రశ్నించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో నిర్వహించిన వివిధ రాష్ట్రాల శాసన సభాపతుల సదస్సులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజల పట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం అనే అంశంపై అయ్యన్న మాట్లాడారు. "కొందరు ఎమ్మెల్యేలు ఒక్క చర్చలోనూ పాల్గొనలేదు. సభకు రాకుండా జీతాలు తీసుకుంటున్నారు. అలాంటి వారిని చూస్తుంటే వేదన కలుగుతోంది. అనైతిక ప్రవర్తనతో ప్రజల దృష్టిలో చులకన కాకుండా ఉంటారా?ఇలాంటి సభ్యుల వ్యవహారశైలిని నిషేధించే నిబంధనలేవీ లేవు. చట్టసవరణ చేసి సభకు రాని సభ్యులకు 'నో వర్క్-నో పే' నిబంధన అమలు చేయాలి. అలాంటి వారిని రీకాల్ చేసేలా ప్రజలకు హక్కు కల్పించాలి" అని అయ్యన్నపాత్రుడు సూచించారు.

## ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి విలువ

దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతోంది. అంతర్జాతీయ విపణిలో డాలరుతో రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. బుధవారం ఇంట్రాడే



ట్రేడింగ్‌లో రూపాయి 91.74 వద్ద కనిష్ఠానికి చేరింది. రూపాయికి ఇప్పటివరకు ఇదే కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు తమ నిధులు తరలించడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఆలస్యం వంటివి సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు కూడా కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. డిసెంబర్?లో ఒకసారి 91 మార్కు దాటగా.. తాజాగా మరోసారి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలకు రూపాయి విలువ చేరడం గమనార్హం.

## భారీగా పెరుగుతోన్న బంగారం ధర

దేశంలో బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. నిన్నటితో పోలిస్తే, ఈ ఉదయం బంగారం ధరల్లో భారీగా పెరుగుదల నమోదు కాగా, ఈ మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతానికి మరింత పైపైకి ఎగబాకాయి.




బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ రోజు బుధవారం(21-01-2026) ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర భారతదేశంలో రూ.1,54,800 ఉంటే, మధ్యాహ్నం గం. 3 ప్రాంతానికి 1,57,260కి చేరింది. ఇది.. నిన్న(మంగళవారం) రూ.1,49,780 ఉంది. అంటే నిన్నటితో పోలిస్తే ఇవాళ్టి మధ్యాహ్నానికి 24 క్యారెట్ల బంగారం ధర దాదాపు రూ.7,480 పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర బుధవారం(21-01-2026) ఉదయం రూ.1,41,900 గా ఉంటే, మధ్యాహ్నం గం.3 ప్రాంతానికి రూ.1,44,150 కు పెరిగింది. నిన్న(మంగళవారం) 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,37,300 ఉంది. అంటే నిన్నటితో పోలిస్తే, ఇవాళ మధ్యాహ్నానికి రూ. 6,850 పెరిగింది. దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో 10 గ్రాముల బంగారం ( 24కే, 22కే) ధరలు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఈ విధంగా ఉన్నాయి..

హైదరాబాద్: 1,57,260; 1,44,150
ముంబై: 1,57,260; 1,44,150
చెన్నై: 1,57,260; 1,44,150
విజయవాడ: 1,57,260; 1,44,150

**ఎందుకు ఇంత పెరుగుతోంది...** బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా భావించడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరగడం, అమెరికా-యూరప్ మధ్య వాణిజ్య యుద్ధ భయాలు, డాలర్ బలహీనత, ద్రవ్యోల్బణ ఆందోళనలు వంటి అంతర్జాతీయ కారణాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. దీంతో పాటు దేశీయ మార్కెట్లో వివాహాల సీజన్, ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కూడా ధరలను మరింత పైకి నెట్టాయి.

**గమనిక:** బంగారం ధరలు తరచూ హెచ్చుతగ్గులకు లోనవుతాయి. అంతర్జాతీయ మార్కెట్ ఆధారంగానూ బంగారం ధరలు మారవచ్చు. తాజా రేట్ల కోసం స్థానిక బులియన్ డీలర్లు లేదా అధికారిక వెబ్‌సైట్లను చెక్ చేయడం మంచిది.

### బంగారయ్య హత్య కేసు.. నిందితులను
# రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లిన పోలీసులు

**(మొదటిపేజి తరువాయి) తుని పట్టణం:** తెదేపా కార్యకర్త లాలం బంగారయ్య హత్య కేసులో 12 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లి కోర్టులో హాజరుపర్చారు. సీఎంఆర్ కూడలి, ఆంజనేయ స్వామి గుడి మీదుగా భారీ బందోబస్తు మధ్య నడిపించారు. కాకినాడ జిల్లా కోటనందూరు మండలం అల్లిపూడిలో ఈనెల 16న వైకాపా శ్రేణులు దాడి చేయడంతో తెదేపా కార్యకర్త బంగారయ్య మృతిచెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టి.. నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శ్రీహరి రాజు వెల్లడించారు. పాతకక్షల నేపథ్యంలో గ్రామంలో రెండు పార్టీల మధ్య చిన్న విషయాలకే గొడవలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ముందస్తు కుట్రలో భాగంగానే.. వైకాపా నాయకుడు చింతకాయల చినబాబు ఇంటి వద్దకు ఆ




పార్టీ శ్రేణులు చేరుకున్నాయన్నారు. వారంతా కాపుకాసి కత్తులు, రాడ్లు, కర్రలతో తెదేపా కార్యకర్తలపై దాడి చేశారని వివరించారు. బంగారయ్యను లక్ష్యంగా చేసుకుని కత్తులతో దాడి చేయడంతో ఆయన కుప్పకూలిపోయాడన్నారు. అనంతరం నిందితులు అక్కడ నుంచి పరారయ్యారని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బంగారయ్య మృతి చెందాడని, తెదేపా కార్యకర్తలను హతమార్చాలనే కుట్రతోనే దాడికి పాల్పడ్డారని డీఎస్పీ వివరించారు.

### గ్రీన్ అమ్మోనియా కేంద్రాల్లో
## పెట్టుబడులు పెట్టండి: మంత్రి లోకేశ్

**రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో మంత్రి నారా లోకేశ్ బిజీ బిజీగా గడుపుతున్నారు. వివిధ దేశాలకు చెందిన వ్యాపార వేత్తలు, సీఈఓలతో భేటీ అవుతూ.. పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు.**

దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ దేశాలకు చెందిన వ్యాపార వేత్తలు, సీఈఓలతో భేటీ అవుతూ ఏపీ మంత్రి నారా లోకేశ్ బిజీ బిజీగా గడుపుతున్నారు. తాజాగా..



జపాన్‌కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈవో అండ్ ఛైర్మన్ యుకియో కానితో మంత్రి లోకేశ్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఏపీలోని గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు లోకేశ్. జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లో-కార్బన్ అమ్మోనియాను సరఫరా చేయడానికి మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకుని సమీపంలోని గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని వారికి విజ్ఞప్తి చేశారు లోకేశ్. పారిశ్రామిక వినియోగదారులకు దృఢమైన క్లీన్ ఎనర్జీ సరఫరా చేయడానికి రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని వెల్లడించారు. జపాన్ భవిష్యత్తు క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్లను ఏర్పాటు చేయాలని జెరా సంస్థ(జీజు=ూ జజరా"బఎఆశీ ఖుఅఅ) నిర్ణయించుకుంది. రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌తో భాగస్వామ్యం ద్వారా యుటిలిటీ-స్కేల్ పునరుత్పాదక శక్తి తయారీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు జెరా సీఈవో యుకియో వెల్లడించారు. పునరుత్పాదక శక్తితో పాటు ఎల్ఎన్‌జీ ఆధారిత విద్యుత్ పరివర్తన, గ్రిడ్-బ్యాలెన్సింగ్ పరిష్కారాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు.

### నేను పెట్టుబడుల గురించి...
## ఎప్పుడూ మాట్లాడను: సుధా మూర్తి

**డీప్‌ఫేక్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రచయిత్రి, రాజ్యసభ ఎంపీ సుధా మూర్తి సూచించారు. పెట్టుబడుల విషయంలో తాను చెప్పినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలపై ఆమె స్పందించారు.**

ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు చాలామంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో డీప్‌ఫేక్ ఒకటి. దీని కారణంగా అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. ఈ వీడియోలపై ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు స్పందించగా.. తాజాగా రచయిత్రి, ఎంపీ సుధా మూర్తి కీలక విషయాలను వెల్లడించారు. ఆమె పెట్టుబడి స్కీమ్‌ల గురించి ప్రచారం చేస్తున్నట్లుగా కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటిపై సుధా మూర్తి స్పందిస్తూ.. అవి నకిలీ వీడియోలని, వాటిని నమ్మొద్దని ఆమె సూచించారు. ఎక్స్ వేదికగా



సుధామూర్తి ఓ వీడియో విడుదల చేశారు. cరూ.20వేలు పెట్టుబడి పెడితే.. పది రెట్ల రాబడి వస్తోందంటూ నేను చెప్పినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు నకిలీవి. ఈ డీప్‌ఫేక్ వీడియోలను చూసి ప్రజలు మోసపోవద్దు. వీటిని నమ్మి నాకు తెలిసినవారు డబ్బులు పోగొట్టుకున్నారు. నేను ఎప్పుడూ ఆర్థికపరమైన పెట్టుబడుల గురించి మాట్లాడను. ఇలాంటి వీడియోలతో ప్రజలు అప్రమత్తంగా, సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నాను. జై హింద్!c అని సుధామూర్తి రాసుకొచ్చారు. సుధా మూర్తి ఒక ప్రసిద్ధ భారతీయ రచయిత్రిగా, సామాజిక కార్యకర్తగా అందరికి సుపరిచితురాలు. ఆమె ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్.ఆర్.నారాయణ మూర్తిని వివాహం చేసుకున్నారు. ఆమె అనేక పుస్తకాలను రచించారు. అలానే తరచూ సామాజిక సమస్యలు, సంస్కృతి, విద్య, మహిళా సాధికారతపై ప్రసంగిస్తూ ఉంటారు.

## నేరగాళ్ల గుర్తింపునకు పోలీసుల కొత్త విధానం

**ఆటోలను అన్నివైపుల ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్..ట్రాఫిక్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలకు బాధ్యతలు**

**ప్రత్యేకంగా అప్లికేషన్ రూపొందించిన అధికారులు..నగరంలో 30 వేల వరకు ఆటోలు 44**

**కొద్దిరోజుల క్రితం ఒక వ్యక్తి బంధువుల ఇంట్లో చోరీ చేశాడు. బంగారు ఆభరణాలు సంచిలో సర్దుకున్న తర్వాత బయటకు వచ్చి ఆటో ఎక్కి పరారయ్యాడు. దీంతో ఇంటి యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టి కేసును ఛేదించారు. ఇలా.. ఆటోలు, డ్రైవర్ల వివరాల సేకరణకు పోలీసులు ఓ కొత్త అప్లికేషన్ను రూపొందించారు.**

**విజయవాడ:** ఇళ్లల్లో చోరీలు చేసిన తర్వాత నేరగాళ్లు ఆటోల్లో పారిపోతున్నారు. ప్రయాణికులు మాదిరిగా ఎక్కి వెళ్లిపోతున్నారు. కొంతమంది జిల్లా దాటేయడానికీ బేరాలు మాట్లాడుకుంటున్నారు. ఇళ్లల్లో దొంగతనాలు చేసినా, మహిళల మెడలో బంగారం గొలుసులు లాక్కున్నా నేరగాళ్లు పారిపోవడానికి ఆటోలు ఉపయోగించుకుంటున్నారు. వారిని సాధారణ ప్రయాణికులుగా భావించి ఆటోడ్రైవర్లు ఎక్కించుకుని గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. ఇలా నేరగాళ్లు పారిపోయిన ఆటోలను గుర్తించడానికి ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ అధికారులు కొత్త పంథాను ఎంచుకున్నారు. సాంకేతికంగా ఆటోలను 'బంధి'స్తున్నారు. ఒకే కేసులో వచ్చిన ఫలితాలను పరిశీలించి ఈ ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఆటోలకు సంబంధించిన అన్ని వివరాలను పక్కాగా సేకరిస్తున్నారు.

**అన్ని వైపులా చిత్రాలు డేటాబేస్‌లో..** నగరంలో మొత్తం ఆరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. 25 వేల నుంచి 30 వేల వరకు ఆటోలు తిరుగుతున్నాయి. ఇవికాకుండా పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు, గన్నవరం, మైలవరం ప్రాంతాల నుంచి ఆటోలు నగరంలోకి ప్రవేశిస్తున్నాయి. విజయవాడ నగరంలో ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో తిరిగే ఆటోలకు వరుస సంఖ్యలను కొన్నాళ్ల క్రితం కేటాయించారు. ఆ నంబర్లతో ఇప్పటికీ కొన్ని ఆటోలు తిరుగుతున్నాయి. ఆ వివరాలు కొన్నిస్టేషన్లలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. నగరంలో నిత్యం తిరిగే ఆటోలకు సీరియల్ నంబర్లు కేటాయించాలని తొలుత అధికారులు భావించారు. ఈ ప్రక్రియ చేపడితే కృష్ణా జిల్లాలోని ఆటోలు వచ్చి చేరిపోతాయనే అనుమానంతో వెనక్కి తగ్గారు. చాలా ఆటోలపై ఇప్పటికీ పాత నంబర్లే కనిపిస్తున్నాయి. కమిషనరేట్ అధికారులు తాజాగా ఆటోలు, వాటిని నడిపే డ్రైవర్ల వివరాల సేకరణకు ఒక అప్లికేషన్ తయారు చేయించారు. ఒక్కో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్ని ఆటోలు ఉన్నాయో వాటి వివరాలను ఎస్‌హెచ్‌వోలు ఈ అప్లికేషన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఆటోకు ముందు భాగం, వెనుక వైపు, ప్రయాణికులు కూర్చునే భాగాలను ఫొటోలు తీసి అప్లికేషన్‌లో అప్‌లోడ్ చేయాలి. వాటితో పాటు డ్రైవర్, యజమాని కార్డులు పొందుపరచాలి. వారి చిరునామా, ఫోన్ నంబర్లను నమోదు చేయాలి. ఇప్పటివరకు సుమారుగా మూడు వేల ఆటోల వివరాలను ట్రాఫిక్ పోలీసులు డేటాబేస్‌లోకి ఎక్కించారు.

**ప్రయోజనం ఏమిటంటే?...** ఎక్కడైనా నేరం జరిగినప్పుడు నేరగాళ్లు ప్రధాన రహదారుల మీదకు వచ్చిన తర్వాత ఆటోల్లో ఎక్కి పారిపోతున్నారు. పోలీసులు రంగులోకి దిగి సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించినప్పుడు ఈ దృశ్యాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆ ఆటోలు వెళ్లే మార్గంలో సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషించినప్పుడు కొన్నింటిలో మాత్రమే వాటి రిజిస్ట్రేషన్ నంబర్లు కనిపిస్తున్నాయి. కొన్ని ఫుటేజీల్లో ఈ నంబర్లలో స్పష్టత ఉండటం లేదు. ఇటీవల ఓ చోరీ కేసులో నిందితుడు ఆటో ఎక్కి పారిపోయాడు. నేరం చేసిన తర్వాత అతడు వేసిన అడుగుల మార్గంలో సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. నిందితుడు నడుచుకుంటూ వచ్చి ఒక ఆటో ఎక్కాడు. ఈ దృశ్యాన్ని పరిశీలించిన పోలీసులు.. సదరు ఆటో నంబరును గుర్తించడానికి పలు సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను సేకరించి విశ్లేషించారు. అందులో ఆటో నంబరు కనిపించలేదు. ముందు భాగంలో అద్దాలకు కింద భాగంలో ఒక వైపున ఓ రాజకీయ మాజీ నాయకుడు ఫొటో, మరోపక్క ఒక రాజకీయ పార్టీ గుర్తు స్టిక్కరింగ్ ఉంది. నిందితుడు ఎక్కడ ఆటో ఎక్కాడో ఆ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు ఈ రెండు సింబల్లు ఉన్న ఫొటోలను పంపి విచారణ చేయించారు. ఆటోను గుర్తించి డ్రైవరును అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితుడిని తెనాలిలో దింపినట్టు వెల్లడించి ఆ చిరునామాను ఇచ్చారు. ఇక్కడి నుంచి పోలీసులు వెళ్లి నిందితుడిని అరెస్ట్ చేసి, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. చీకట్లో ఆటోల రిజిస్ట్రేషన్ నంబర్లు కనిపించనప్పుడు వాటికి వెనుక, ముందు ఉన్న గుర్తులు, సొట్టలు, వాటిపై పడిన గీతలు దర్యాప్తునకు ఆధారాలుగా ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు.

# మనమే స్టేట్ టాపర్ లు కావాలి

- ఆత్మవిశ్వాసం ఉండాలి
- గోల్ పెట్టుకోవాలి
- విజువలైజేషన్ టెక్నిక్ ఉపయోగించుకోవాలి
- గ్రోత్ మైండ్ సెట్ కలిగి ఉండాలి



**గుంటూరు, గాయత్రి వార్తలు:** పది పరీక్షలలో మనమే స్టేట్ టాపర్ లు కావాలి అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు "విజయం మనదే" కార్యక్రమంను ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. గుంటూరు జిల్లా నుండి స్టేట్ టాపర్ లుగా ఉండాలని వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామని, అందులో వంద రోజుల కార్యక్రమం ఒకటని చెప్పారు. "మీ భవిష్యత్తు బాగుండాలి" అన్నారు. భవిష్యత్తుకు పదవ తరగతి మొదటి మెట్టు అని దానిలో అద్భుత ప్రతిభ కనబరచాలని సూచించారు. భయం వద్దు.. ఆత్మవిశ్వాసం ఉండాలి ఎవరికైనా పరీక్ష అంటే భయం ఉందా? అని జిల్లా కలెక్టర్ విద్యార్థులను ప్రశ్నించారు. కొద్ది మంది భయం ఉంది అంటూ చేతులు ఎత్తారు. భయం అవసరం లేదు.. ఆత్మవిశ్వాసం ఉండాలి.. బాగా చదవాలి.. అంతే ఉత్తీర్ణత సాధించగలమని పేర్కొన్నారు. అయితే అతి ఆత్మవిశ్వాసం ఉండరాదని హితవు పలికారు. ప్రతి మార్కు అవసరమే అన్నారు. ప్రతి ఒక్కరూ స్టేట్ టాపర్ గా రావాలి అని ప్రేరేపించారు. చిన్న టిప్స్ తెలుసుకుంటే స్టేట్ టాపర్ కావచ్చు అన్నారు. ఇప్పటి నుంచి రోజు రాయడం ప్రాక్టీస్ చేయాలని కోరారు. పెద్ద గోల్ పెట్టుకోవాలి మీకు గోల్ ఉందా... అని ప్రశ్నించారు. విద్యార్థులు వారి గోల్ లను తెలిపారు. పెద్ద గోల్ పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ ఉద్బోధించారు. "విజువలైజేషన్" టెక్నిక్ ను ఉపయోగించుకోవాలని కోరారు. పదవ తరగతి పరీక్షలకు బాగా చదువుతున్నాను, పరీక్షలు బాగా రాస్తున్నాను, మంచి మార్కులు సాధించాను అని ప్రతి క్షణం విజువలైజేషన్ చేసుకోవాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి "యూ ఆర్ ఆల్ వెరీ లక్కీ" అని పేర్కొంటూ, ఎందుకో తెలుసా అని ప్రశ్నించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థులు తెలియజేయగా... ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని ఉత్తమ విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. అయితే ఒత్తిడి లేని స్వేచ్ఛను భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా మంచికి వాడుకోవాలన్నారు. బాగా చదవాలి.. ర్యాంక్ లు సాధించాలి.. ఉన్నత స్థాయి అందుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు గర్వపడాలి "తల్లిదండ్రులు గర్వపడే విధంగా మీరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలి" అని జిల్లా కలెక్టర్ ప్రేరణ కల్పించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారు. వారి కష్టాలకు ఫలితం చూపించాలి అన్నారు. నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలి ప్రతి రోజు నైపుణ్యాలు అభివృద్ధికి ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. "గ్రోత్ మైండ్ సెట్" కలిగి ఉండాలన్నారు.మిమ్మల్ని మీరు ప్రతి క్షణం ఉత్తమ భవిష్యత్తు దిశగా మానసికంగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎక్కువ కష్టపడితే సౌకర్యవంతమైన జీవితం లభిస్తుందని... సౌకర్యవంతం కోరుకుంటే భవిష్యత్తులో కష్టపడాల్సి వస్తుందని తెలిపారు. స్టేట్ టాపర్ లు అవుతాం.. మీతో కంగ్రాట్స్ చెప్పించుకుంటాం జిల్లా కలెక్టర్ ప్రసంగానికి ఉత్తేజితుల్సిన విద్యార్థులు "స్టేట్ టాపర్ లు అవుతాం.. మీతో కంగ్రాట్స్ చెప్పించుకుంటాం" అని జిల్లా కలెక్టర్ తో అన్నారు. మీరు చెప్పిన ఆత్మవిశ్వాసం, గోల్, విజువలైజేషన్ టెక్నిక్, గ్రోత్ మైండ్ సెట్ అంశాలు గొప్ప ప్రేరణ ఇచ్చాయని.. ఇదే స్ఫూర్తితో మా లక్ష్యాలు చేరుకుంటామని కొంత మంది చెప్పగా, తమీమ్ అన్సారియా లాగా ఐ.ఏ.ఎస్ అవుతామని కొంత మంది విద్యార్థులు చెప్పారు. ఇప్పటి వరకు చిన్న గోల్ తో ఉన్నామని, ఇప్పటి నుంచి పెద్ద గోల్ పెట్టుకోవాలనే ప్రేరణ పొందామని మరి కొందరు చెప్పారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు పరీక్షలు రాసే విధానంలో టెక్నిక్ లను తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా. షేక్ సలీం భాషా, ఇతర విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

- ఇంటింటికి సిపిఎం ఉపాధి ప్రచార ఆందోళన కార్యక్రమం
- సిపిఎం జిల్లా నేత యర్రంశెట్టి నాగేంద్రరావు

**గాయత్రి వార్తలు:** విబిజీ రామ్ జి 2025 కార్పొరేట్ చట్టాన్ని రద్దు చేసి, 2005 ఉపాధిహామి చట్టాన్ని పునరుద్ధరించాలి అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు ఉపాధిని దెబ్బకొట్టే కొత్త చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ గోడ పత్రికలను విడుదల చేసి అనంతరం కుక్కునూరు మండల కేంద్రంలో ఇంటింటికి సీపీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు యర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు పని హక్కుగా ఉన్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబిజీ రామ్ జీ స్కీమ్ పథకంగా మార్చివేసింది. మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన '2025 ఉపాధి చట్టం' భారతదేశ గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, ఎ నిరుద్యోగ యువత మరియు మహిళలపై కేంద్రం బహిరంగ యుద్ధాన్ని ప్రకటించింది. 2005 ఉపాధి హామీ చట్టాన్ని ప్రజలు సుదీర్ఘ



పోరాటాల ఫలితంగా సాధించుకున్నది. ఈ చట్టబద్ధమైన పని హక్కును కేంద్రం లాక్కుంటుంది. కార్పొరేట్ లాభాల కోసం పేదల బతుకులను బలిపెడుతుంది. కేంద్ర ప్రభుత్వం ధయాదాక్షణ్యాలతో వారు చూపిన్పుడే గ్రామీణ ఉపాధి హామీ పని ఉంటుంది. కేంద్రం నిధుల్ని 90% నుండి 60% కు కత్తిరించి రాష్ట్రాలపై 10% నుండి 40% భారం మోపింది. మహనీయులు మహాత్మాగాంధీ పేరు తొలగించి 'నాధురామ్' పేరు పెట్టారు. ఈ నేపథ్యంలో, 2005 గ్రామీణ పేదలకు ఉపాధి హక్కు పరిరక్షణకై నిర్ణయం చేసిన చట్టాన్ని ఎ పునరుద్ధరించాలి. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందిరిపై ఉంది. 2025 నల్ల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త ప్రజలంతా గొంతేత్తాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ నాయకులు తిరోజుల సురేష్,రమేష్,కిషోర్,వెంకట్రావు,వెంకటేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేరికపాడు గ్రామంలో నెహ్రూ బాలల పార్లమెంట్ పిల్లల ప్రమాణ స్వీకారం

ఈరోజు క్రోసూరు మండలం పెరికపాడు గ్రామంలో నెహ్రూ బాలల పార్లమెంటు సభ్యులకి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత తండు లక్ష్మణ్ వహించారు పిల్లలు చిన్న వయసు నుంచే పర్యావరణం మీద. విద్య మీద బాల సంరక్షణ మరియు వారి భావాలను వ్యక్తపరిచే విధంగా పిల్లల్ని సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు ముఖ్యఅతిథిగా యు శ్రీధర్ గారు గ్రామ సర్పంచ్ విచ్చేసి నారు వారు



మాట్లాడుతూ మా యొక్క మా రూముల గ్రామానికి గుడ్ షెఫర్డ్ సంస్థ వచ్చి మా పిల్లలకి నాయకత్వ లక్షణాలు నేర్పించి వారిని భవిష్యత్తులో ఒక మంచి పౌరులుగా తయారు చేసే విధంగా ఈ సంస్థ ప్రయత్నం చేస్తున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు అదేవిధంగా పెరికపాడు పంచాయతీ సెక్రెటరీ ఖాజావలి మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసు నుంచే మంచి నాయకులుగా ఎదిగే విధంగా వారిని తయారు చేస్తుందన్నారు ఈ కార్యక్రమాలలో సంస్థ డైరెక్టర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసు నుంచే నాయకత్వ లక్షణాలు కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రజల పట్ల గౌరవం మర్యాద అనే విషయాలు పార్లమెంట్లో పిల్లలకి తెలియజేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా పిల్లలు భవిష్యత్తులో మంచి వ్యక్తులుగా రాణించాలంటే ఇప్పటినుంచే వారికి హక్కులు బాధ్యతలు గురించి తెలియజేయాలన్నారు. అదేవిధంగా పిల్లలు సమాజ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వా డి టీచర్స్ ఆశ వర్కర్స్ మరియు సంస్థ సిబ్బంది బాలల పార్లమెంటు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంతేటి బ్రహ్మయ్య నియామకం





భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంతేటి బ్రహ్మయ్య గారిని నియమిస్తూ ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ గారు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎస్ మోర్చా కమిటీ ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా కంతేటి బ్రహ్మయ్య మాట్లాడుతూ గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా, తాడికొండ అసెంబ్లీ కన్వీనర్ గా, జిల్లా మీడియా ప్యానల్ లిస్ట్ గా తదితర బాధ్యతలో పని చేసిన వారికి ఇప్పుడు ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఎస్సీ వర్గాలలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తారని తెలియజేయడం జరిగింది. తనకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్, రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జి, ఎస్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్,పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ, జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు , రాష్ట్ర నాయకులు చరక కుమార్ గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్పెల్ బీ లోమెరిసిన పెదరాయిగూడెం విద్యార్థిని రిషిక

- రిషికకు పలువురు ఉపాధ్యాయుల ప్రశంసలు



కుక్కునూరు మండలంలోని పెదరాయిగూడెం ఎం పి యు పి ఎస్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న నడిపింటి రిషిక స్పెల్ బీ లో అమోఘమైన నైపుణ్యాన్ని ప్రదర్శింది. ఏడు జిల్లాల విద్యార్థులతో పోటీపడి తనలో దాగివున్న విద్యను మారుమూల గ్రామంలో చదువుతూ స్పెల్ బీ లో మండల స్థాయి నుంచి రీజినల్ స్థాయి వరకు వెళ్లి అద్భుతమైన నైపుణ్యాన్ని కనపరిచి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చిన నందిపాటి రిషిక.కాకినాడలో రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న రిషిక. ఈ స్పెల్ బి లో నైపుణ్యంలో తర్ఫీదు ఇచ్చిన అధ్యాపక బృందం ప్రత్యేక చొరవ తీసుకున్న ఉపాధ్యాయురాలు అక్కమ్మ ని గ్రామస్తులు కొనియాడారు ముమ్ముందు ఇటువంటి విద్యార్థులు గ్రామాలలో ఉంటారని వారిని వారి నైపుణ్యాన్ని బయటకు తీసుకువచ్చి మంచి భవిష్యత్తును ఇవ్వాలని గ్రామస్తులు అన్నారు

# రోడ్డుపై పొగ దాడి! ద్విచక్ర వాహనదారుల ప్రాణాలతో ఆటాడుకుంటున్న ఫాస్ట్ ఫుడ్ స్టాల్



**గాయత్రి వార్తలు:** నరసరావుపేట సత్తనపల్లి రోడ్డులో వినాయకుడి గుడి సమీపంలో ఉన్న మోరియా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద ఏర్పడిన పరిస్థితి ప్రజల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. షాప్?కు సంబంధించిన స్టాల్?ను రోడ్డుపైకి తీసుకువచ్చి ఏర్పాటు చేయడమే కాకుండా, భారీ ఫ్యాన్?ను నేరుగా రోడ్డుపై ఉంచడం వల్ల వంటకాల పొగ రహదారిపైకి వ్యాపిస్తోంది.ఈ పొగ కారణంగా ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేగంగా ప్రయాణించే వాహనదారుల కళ్లకు పొగ తగలడంతో దృష్టి మసకబారి ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. రద్దీగా ఉండే ఈ మార్గంలో ఇలాంటి నిర్లక్ష్యం ఏ క్షణంలోనైనా ప్రాణనష్టం కలిగించే ప్రమాదంగా మారుతుందని స్థానికులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, రోడ్డుపైకి వచ్చిన స్టాల్?ను లోపలికి మార్చించి, ఫ్యాన్?ను సురక్షితంగా ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీయకముందే అధికార యంత్రాంగం అప్రమత్తమై ప్రజల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రిటైర్డ్ మున్సిపల్ ఉద్యోగి మార్కండేయులు మృతి

- కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, జనవరి 22,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి పట్టణం 14వ వార్డుకు చెందిన రిటైర్డ్ మున్సిపల్ ఉద్యోగి చింతలపూడి మార్కండేయులు ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వారి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మార్కండేయులు మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన మధుసూదన్ రెడ్డి , కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ నివాళు లర్పణ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల రాజు, కంటా ఉదయ్ కుమార్, ఉత్తరాజీ శరవణ కుమార్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, మున్నా రాయల్, చింతామణి పాండు, అట్ల రమేష్, యోగా యాదవ్, మోగరాల గణేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకత్వానికి బీజేపీ పెద్దపీట - డా. చంద్రప్ప

**శ్రీకాళహస్తి, జనవరి22,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**



భారతీయ జనతా పార్టీ నిరంతరం యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తోందని బీజేపీ సీనియర్ నేత, తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డా. చంద్రప్ప అన్నారు. సమర్థవంతమైన వ్యక్తిని బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించడం ద్వారా యువ నాయకత్వానికి మరోసారి పెద్దపీట వేసినట్టయిందని ఆయన కొనియాడారు.యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడంలో బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని, ఈ నిర్ణయంతో అది మరోసారి నిరూపితమైందని డా. చంద్రప్ప వ్యాఖ్యానించారు. కేంద్రంలో నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రారంభం నుంచే యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన గుర్తు చేశారు.మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల దేశవ్యాప్తంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని వివరించారు. దేశంలో బీజేపీ బలమైన రాజకీయ శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు.యువ నాయకుడిని జాతీయ అధ్యక్షుడిగా నియమించడంతో దేశ ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని, దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని నమ్మే ఏకైక పార్టీ బీజేపీనేనని డా. చంద్రప్ప స్పష్టం చేశారు. యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయ కమిషన్ ఏపీ కార్యదర్శిగా నిర్మల కుమార్

**శ్రీకాళహస్తి, జనవరి 22,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**



జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయ కమిషన్ (రిజిస్ట్రేటెట్) ఆర్గనైజేషన్, ఢిల్లీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీ జి. నిర్మల కుమార్?ను ఒక సంవత్సరం కాలానికి నామినేట్ చేసినట్లు రాష్ట్ర కమిటీ వెల్లడించింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ నిర్మల కుమార్?కు శుభాకాంక్షలు తెలియజేసింది. సమాజం, యువత, పిల్లలు, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు మరియు సాధారణ ప్రజలకు వారి హక్కులపై అవగాహన కల్పిస్తూ సేవలు అందించాలని కమిటీ ఆకాంక్షించింది. అలాగే " ఎన్?హెచ్ఆర్?ఎస్?జేసీ " కార్యకలాపాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు శక్తివంతమైన, డైనమిక్ చర్యలు తీసుకుని సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యతను ఆయనకు అప్పగించినట్లు తెలిపింది.నిర్మల కుమార్ సామాజిక సేవల ద్వారా మానవ హక్కులు, సామాజిక న్యాయ పరిరక్షణకు మరింత బలం చేకూరుతుందని రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది ఈ నియామకం రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణకు కీలకంగా నిలుస్తుందని కమిటీ పేర్కొంది.

# రోడ్డు భద్రతపై అవగాహన

గాయత్రి వార్తలు:
మాడికొండలోని విశాల్ మెగా మార్ట్?లో అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.




మాడికొండ ఎస్?హెచ్?ఓ ఆధ్వర్యంలో, ఎస్?ఐ పాల్గొని సిబ్బందికి రోడ్డు భద్రతపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, ట్రిపుల్ రైడింగ్, వాహనం నడుపుతూనే సెల్?ఫోన్ వినియోగం, అతివేగం వంటి చర్యలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్?బెల్ట్ వినియోగించాల్సిన ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో విశాల్ మెగా మార్ట్‌కు చెందిన సుమారు 150 మంది సిబ్బంది పాల్గొని, రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై అవగాహన కార్యక్రమం..

**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఏం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ.)**

గాయత్రి వార్తలు:
కు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు , కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తో పాటు ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోటలక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ. ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్?గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు..వీబీ జీ రామ్ జీను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, ప్రజలకు ఉపాధి హక్కును, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులను తిరిగి కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ, గ్రామ పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.
ఏం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ. స్థానంలో తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ చట్టం గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. గతంలో ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 100 రోజుల పని హక్కు ఉండేదని, ప్రస్తుతం వీబీ జీ రామ్ జీ



చట్టం వల్ల కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి బడ్జెట్ కేటాయించినప్పుడే పని లభించే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తెలిపారు. ఇది ప్రమాదకరమైన విధాన మార్పు అని స్పష్టం చేశారు. ఇది గ్రామీణ పేదల సంక్షేమాన్ని దెబ్బతీసే తిరోగమన చర్య అని అభివర్ణించారు. ముఖ్యంగా పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కేవలం పేరు మార్పు కాదని. గాంధీజీ స్ఫూర్తితో వచ్చిన ఈ పథకం తాత్విక పునాదులపై చేసిన దాడి అని ఆరోపించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, సమాజంలోని చివరి వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆయన ఆశయాలకు ఈ చట్టం ప్రతీక అని గుర్తుచేశారు. ఇప్పటివరకు ఉపాధి హామీ పథకంలో అసంఘటిత కార్మికుల వేతనాల భారాన్ని దాదాపుగా కేంద్రమే భరిస్తుండగా, కొత్త విధానంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలని ప్రతిపాదించారు. దీని వల్ల పేద రాష్ట్రాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని, వేతనాల చెల్లింపులో జాప్యం జరిగి పథకం నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు గ్రామీణ పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభం వంటిదని, దీనిని బలహీనపరచడం దేశాభివృద్ధికి ఏ మాత్రం మంచిది కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, అధికారులు, ప్రజలు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమం :



అక్కలరెడ్డి పల్లె గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులు మరియు పాడి రైతులకు పాడి పోషణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్ బాలునాయక్ గారు ,డాక్టర్ కే శ్రావణ్ కుమార్ గారు మరియు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఎస్ఎఫ్-2026కు విద్యార్థుల భారీ సందడి

గాయత్రి వార్తలు:

**ఎస్ఐఎస్ఎఫ్--2026కు విద్యార్థుల భారీ సందడి సంగారెడ్డి జిల్లా/రామచంద్రపురం/నమస్తే ఇందూర్/జనవరి 22. కే యాదయ్య బ్యూరో చీఫ్**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీఈఆర్?టీ మరియు బెంగళూరు సంయుక్తంగా నిర్వహిస్తున్న దక్షిణ భారత విజ్ఞాన ప్రదర్శన--2026 (సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్--2026) ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా ఆర్.సి.పురం మండలం కొల్లూర్?లోని గౌడియం స్కూల్ క్యాంపస్?లో ఘనంగా కొనసాగుతోంది. ఈ విజ్ఞాన ప్రదర్శన 19-01-2026న ప్రారంభమై 23-01-2026తో ముగియనుంది. విజ్ఞాన ప్రదర్శన మూడో రోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిరంతర సందర్శనలతో ఉత్సాహభరితంగా కొనసాగింది.



విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనల్లోని వివిధ ప్రాజెక్టులను పరిశీలిస్తూ, ఇంటరాక్టివ్ సెషన్లలో చురుకుగా పాల్గొంటూ కనిపించారు. దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ మార్గదర్శక ఉపాధ్యాయులతో కలిసి ఈ విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొని, తమ వినూత్న ప్రాజెక్టులు, ఆలోచనలను ప్రదర్శించారు. స్మార్ట్ దోమల నివారణ జాలం, ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం (ఆంధ్రప్రదేశ్), సెన్సార్ల సహాయంతో నడుస్తున్న బస్సుల్లో అగ్ని ప్రమాదాలను నివారించే విధానం, పాఠశాల స్థాయిలో వ్యర్థాల నిర్వహణ వంటి అనేక అద్భుతమైన విజ్ఞాన ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలు విద్యార్థుల లోతైన శాస్త్రీయ అవగాహనను, వాటిని వాస్తవ జీవిత సమస్యల పరిష్కారానికి వినియోగించే సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఒక సందర్శక ఉపాధ్యాయుడు తెలిపారు. ప్రదర్శిత ప్రాజెక్టులను నిపుణులైన న్యాయనిర్ణేతలు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం మూల్యాంకనం చేశారు. మూడో రోజు నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్లు విజ్ఞాన ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ రోజున తల్లిదండ్రుల సైతం చురుకైన భాగస్వామ్యం కనిపించడంతో, ఈ కార్యక్రమం అందరికీ అనుభవాత్మకమైన అభ్యాస వేదికగా మారింది. ఎస్?ఐఎస్?ఎఫ్--2026 మూడో రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని 7 జిల్లాల నుంచి 187 పాఠశాలలకు చెందిన సుమారు 10,173 మంది విద్యార్థులు ఈ విజ్ఞాన ప్రదర్శనను సందర్శించినట్లు అంచనా. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, వినూత్న ఆలోచనలు మరియు అనుభవాత్మక అభ్యాసాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

# గిద్దలూరు గడ్డపై పుట్టిన కల వెండితెరపైకి "షీ"

గాయత్రి వార్తలు:
మారుమూల గిద్దలూరు నేలపై పుట్టిన ఓ కల ఇప్పుడు వెండితెరపై వెలుగులు చిందించేందుకు సిద్ధమైంది. గిద్దలూరు ప్రాంతానికి చెందిన కొమ్మునూరి సునేష్ దర్శకత్వంలో రూపొందిన హర్రర్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్




మూవీ "షీ" త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. చిన్న ఊరి నుంచి సినిమా స్థాయికి ఎదగడం గిద్దలూరు వాసులందరికీ గర్వకారణంగా మారింది. మన ప్రాంత ప్రతిభ, పట్టుదల, కలల బలాన్ని చాటిచెప్పే ఈ చిత్రం గిద్దలూరు పేరును మరింత ఎత్తుకు తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ చిత్రంలో సునేష్ కొమ్మునూరి, క్రాంతి చిట్టెం , విజయ్ దేవ్, ఎం.జి. కిరణ్, ఎస్?కే. అజీజ్, ఆర్. మల్లు నాయక్, ఏ. కోటేశ్వర రావు, ఎస్?కే. ఖాజా హుసేన్ , ప్రసాద్ ,ప్రమీల, సుమశ్రీ, శోభా రాణి తదితరులు నటించారు. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఇందులో భాగమైన ప్రతి నటీనటులకు, సాంకేతిక బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ గిద్దలూరు ప్రతిష్టను నిలబెట్టాలని ప్రాంతవాసులు ఆకాంక్షిస్తున్నారు.

# సేవాభావమే ఆయుధంగా.. గెలుపే లక్ష్యంగా 19వ డివిజన్ రేసులో వేన్నం రజితా రెడ్డి

**– కాంగ్రెస్ టికెట్ కోసం పోటీలోకి దిగిన నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు**

గాయత్రి వార్తలు:
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ (రేకుర్తి) కార్పొరేటర్ స్థానం జనరల్ మహిళా కేటగిరీగా ఖరారవడంతో కాంగ్రెస్ పార్టీలో టికెట్ రేసు ఆసక్తికరంగా మారింది. ఈ స్థానానికి కాంగ్రెస్ పార్టీ టికెట్




కోసం నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేన్నం రజితా రెడ్డి బరిలో నిలవడంతో రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనతి కాలంలోనే జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించిన వేన్నం రజితా రెడ్డి, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ జిల్లా స్థాయి నాయకుల ప్రశంసలు అందుకున్నారు. ఆమె సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించింది.

### మహిళా కాంగ్రెస్‌కు పటిష్ట బలం

సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొనసాగుతూ అనేక మంది మహిళా కార్యకర్తలను తీర్చిదిద్దిన రజితా రెడ్డి, పట్టణం నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేశారు. మహిళల హక్కులు, సంక్షేమ అంశాలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించారు.

### రేకుర్తిలో పెరుగుతున్న మద్దతు

రేకుర్తి డివిజన్?లో ప్రజల సమస్యలపై స్పందిస్తూ ముందుండే నాయకురాలిగా రజితా రెడ్డికి మంచి పేరు వచ్చింది. ముఖ్యంగా మహిళలు, యువత నుంచి ఆమెకు బలమైన మద్దతు లభిస్తోంది. డివిజన్ అభివృద్ధికి ఆమెలాంటి నాయకత్వం అవసరమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.
కాంగ్రెస్ పార్టీ నుంచి కార్పొరేటర్ టికెట్ వేన్నం రజితా రెడ్డికే కేటాయిస్తే భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ప్రాంత ప్రజలు కూడా రజితా రెడ్డి గెలుపు ఖాయమని స్పష్టంగా చెబుతున్నారు.

# మాజీ సర్పంచ్ శివ చరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్

**ముఖ్య అతిథులు హాజరైన పిసిసి ఉపాధ్యక్షులు పట్లలో సంగమేశ్వర్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డి**

**– యువత క్రీడలో రాణించాలి**

గాయత్రి వార్తలు:
లివట్పల్లి మండల పరిధిలోని మార్వెళ్ళి గ్రామములో మాజీ సర్పంచ్ శివశరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్కు ముఖ్య అతిథులుగా విచేసిన పిసిసి ఉపాధ్యాక్షులు పట్లోల్ల సంగమేశ్వర్ మరియు అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి , యువత క్రీడల్లో రాణించి అద్భుతమైన ప్రతిభను చూపిస్తే గ్రామానికి మంచి గుర్తింపు లభిస్తుందని అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి




అన్నారు మార్వెళ్ళి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రిమియర్ లీగ్ వాలీబాల్ టోర్నమెంట్ను పెట్లోళ్ల సంగమేశ్వర్,కొప్పుల శేషారెడ్డి ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలిపి గెలుపు పొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు అనంతరం కూచిపూడి నృత్యలను తెలుగు సాంప్రదాయాలను తిలకించారు ఈ సందర్భంగా శేషారెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాదరు క్రీడలు మానసిక ఉల్లాసంతొ పాటు శారీరకదృఢతవని క్రమశిక్షణనీ పెంచుతాయని పేర్కొన్నారు గెలుపు ఓటముల కంటే క్రీడ స్ఫూర్తితో ఆడటం ముఖ్యమని యువతకు సూచించారు గ్రామంలో ప్రతిభవంతులైన క్రీడ కారులను గుర్తించి భవిష్యత్తులో వారికి తగినంత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు వారి వెంట జోగిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి, జోగిపేట్ సి ఐ అనిల్ కుమార్, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, బైరాన్ దిబ్బ సర్పంచ్ వీరన్న, రోషన్, జైపాల్ నాయక్, క్రీడాకారులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# నేడు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పర్యటన వివరాలు

గాయత్రి వార్తలు:
యువ నాయకులు, రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌ పుట్టినరోజు సందర్భంగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రేపు శుక్రవారం 23 తేదీన పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పార్టీ కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ ఉదయం 9.30 గంటలకు టిడిపి కార్యాలయంలో సీఎంఆర?ఫ్ చెక్కుల పంపిణీ అనంతరం నారా లోకేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం 10 : 30 నిమిషాలకు ఆవరణలో క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం 11 గంటలకు ఏరియా హాస్పిటల్ కు వైద్య పరికరాలు, వస్తువులు అందించే కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటలకు వలేటివారిపాలెం మండలం చుండిలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహ శంకుస్థాపన సాయంత్రం 4 గంటలకు లింగసముద్రం కాలనీలో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభం సాయంత్రం 6గంటలకు ఉలవపాడు మండలం మన్నేటికోట కాలనీలో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.